

11

# విప్లవోద్యమం అంతం కాలేదు

■ బతికున్నంతకాలం విప్లవోద్యమానికి రుణపడి ఉంటా ■ మావోయిస్టు మాజీ నేత బండి ప్రకాశ్


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ సోమవారం | 2 మార్చి 2026 | ■ 11 పేజీలు


■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి


ఇరాన్‌పై అమెరికా దాడితో గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందడంతో ప్రతిగా ఇరాన్ భారీ దాడులకు దిగింది. అమెరికా బేస్ క్యాంపులు, మిత్రదేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో విరుచుకుపడుతోంది. ఇప్పటికే దోహా, బెహ్రాయిన్, ఖతార్, యూఏఈ, కువైట్, జోర్డాన్, దుబాయ్ తదితర దేశాల్లోని అమెరికా బేస్ క్యాంపులపై ఇరాన్ దాడులు చేస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం వెళ్లిన నిర్మల్ జిల్లా వాసులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. దాడులతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియడం లేదని జిల్లాకు చెందిన పలువురు ఫోన్‌లో వివరించారు. ఇల్లు వదిలి బయటకు రావద్దన్న ప్రభుత్వాల సూచనలు పాటిస్తున్నామన్నారు. ఖతార్‌లో ఉద్యోగులకు కంపెనాలు వర్క్‌ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని ఇవ్వగా, విద్యార్థులకు జరుగుతున్న సీబీఎస్‌సీ పరీక్షలను అక్కడి ప్రభుత్వం వాయిదా వేసినట్లు తెలిపారు. మరో వైపు తమవారు ఎలా ఉన్నారోనని అనుక్షణం వారి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు వారి కుటుంబ సభ్యులు.



## అమ్మో గల్ఫ్ ఉద్యోగాలు



# బిక్కుబిక్కుమంటూ..!




- ■ గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న వలస కార్మికుల భయాందోళన
- ■ ఇరాన్ దాడులతో అనుక్షణం భయం భయం
- ■ ఖతార్, దుబాయ్, కువైట్‌లో జిల్లా వాసులు
- ■ బాంబుల మోతతో 'వలస' కుటుంబాల్లో ఆందోళన
- ■ ఫోన్‌లు, వీడియోకాల్‌ల ద్వారా ఆరా తీస్తున్న వైనం
- ■ సురక్షితంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం..
- ■ బయటకు వెళ్లొద్దని ఆయా దేశాల ప్రభుత్వాల సూచన
- ■ బంకర్లలో తలదాచుకున్న ఉమ్మడి జిల్లా వాసులు
- ■ టెల్ అవీవ్‌లో, కువైట్, బ్రహెయిన్ ఆదేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిర్మల్ జిల్లా, ఆర్మూర్, నిజామాబాద్ కార్మికులు
- ■ ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లో తెలుగు వాళ్లు అప్రమత్తంగా ఉండాలి
- ■ ఆ దేశాల్లోని ఎంబసీలతో సంప్రదింపులు జరపాలి
- ■ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

07



3

## వడ్డీ వ్యాపారం పేరుతో కుచ్చుటోపీ

- ■ రూ.1.58 కోట్లతో బాధితులకు టోకరా
- ■ నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

### కమిషనరేట్ పరిధిలో

## పోలీస్ యాక్ట్ అమలు



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఆదివారం కమిష నరేట్ కార్యాలయం నుండి మాట్లాడారు. కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధ ఆజ్ఞలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# అడవిలో రంగుల పున్నమి

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

హోలీ పండుగ వచ్చిదంటే చాలు ఆదిలాబాద్ అడవుల్లో సంబరాలు అంబరాన్ని అంటుతాయి. గిరిజనులు ఆడే ఆటపాటలు లంబాడీ, ఆదివాసుల రంగుల వేడుకలు అడవికే అందానిస్తుంది. అడవులతోనే మమేకమైన ఆదివాసుల సహజమైన జీవనశైలికి దురాడీ కోబ్రె (కుడుకుల) పండగ అద్దం పడుతుంది. ఆదిమ గిరిజన గూడాల్లో అట్టహాసంగా జరుగుతున్న ఈ పండుగను రంగుల పున్నమిగా భావిస్తారు. హోలీ పండుగ గిరిజనుల అభిమాన పండుగ. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో ఆదివాసీలు ఉత్సాహంగా జరుపుకునే ప్రకృతి పండుగ. పచ్చని ప్రకృతిలో లభించే స్వచ్ఛమైన గోగుపూల రంగులతోనే రంగులు తయారు చేసి హోలీ జరుపుకోవడం గిరిజనుల తరతరాల సంప్రదాయం. హోలీ జరుపుకోవడంలో ఆదివాసీల ఆచారం విభిన్నం.

- ■ గిరిజన గూడెల్లో వింతైన సంబురాలు..
- ■ నేడు పులారా.. రేపు దురాడి
- ■ డోలు బాజాలతో తరలివెళ్లనున్న ఆదివాసీలు
- ■ పచ్చని అడవిలో ఏళ్లుగా వస్తున్న ఆచారం..
- ■ సంప్రదాయబద్ధంగా కాముడి దహనం
- ■ కర్రల యుద్ధం.. కుడుకల పండుగ..
- ■ ఆదివాసీ గిరిజన హోలీలో ఇదో ప్రత్యేక లోకం!



08

# 44 ఏళ్ల తర్వాత ఇంటికి 'మల్లోజుల'

10

- ■ భావోద్వేగానికి గురైన కుటుంబసభ్యులు
- ■ పెద్దన్న అంజన్న ఆరోగ్యం గురించి ఆరా..
- ■ ఎన్నికల్లో పోటీ చేయాలని కోరిన స్నేహితులు
- ■ మార్చి31న మళ్లీ వస్తా.. అప్పుడే అన్నీ మాట్లాడతా..
- ■ పోలీసుల తొందరతో అన్నం తినకుండానే గడ్చిరోలికి



నలభైనాలుగేళ్ల అజ్ఞాత జీవితం.. అనంతరం ఆయుధాలతో సహ పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు.. పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోనూ దాదాను చూసి ఒక్కసారిగా కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.



# విద్యార్థుల సంక్షేమం, విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యత

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి

**మంచిర్యాల, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం, విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలుర సమీకృత వసతి గృహంపై వెలువడిన వార్తల నేపథ్యంలో ఆదివారం వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి భోజన సంఫరా, త్రాగునీరు, వసతి, వంటశాల ఏర్పాట్లను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ వసతి గృహంపై వెలువడిన వార్తల నేపథ్యంలో వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించడం జరిగిందని, హాస్టల్ స్థాయిలో పర్యవేక్షణ, సమన్వయంలో తాత్కాలిక లోపం కారణంగా భోజన సరఫరా, కొంతమంది ప్రాథమిక సౌకర్యాలలో అంతరాయం ఏర్పడినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టడం జరిగిందని, విద్యార్థులకు నిరంతర భోజన సరఫరా, శుద్ధమైన త్రాగునీరు, వసతి, వంటశాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వసతి గృహంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని, సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బందిని కఠినంగా హెచ్చరించడం జరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే బాధ్యులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు జరిగిన సంఘటనకు బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# విద్యా కమిషన్ సిఫార్సులు సవరించాలి

**జన్నారం, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక విద్య కమిషన్ సిఫారసులను సవరించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు విద్యా కమిషన్ను డిమాండ్ చేశారు. ఆదివారం జన్నారంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు.. విద్యా కమిషన్ సిఫారసులు ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ముఖ్యంగా జీతా బత్యాల గురించి ప్రస్తావించడం చాలా దారుణమైన విషయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 20 సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి తన యొక్క చివరాకరి నేల జీతం రూ. 1లక్ష యాభై వేలు ఉండటంలో తప్పేంటి అని ఆయన కమిషన్ను ప్రశ్నించారు. ప్రభుత్వం కమిషన్ ఉపాధ్యాయ ఉద్యోగుల వేతనాలనే చూస్తుంది,కానీ వారు అంకిత భావంతో ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం యొక్క అభివృద్ధిలో భాగమనే విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యాశాఖలోని ఉపాధ్యాయులు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా వేతన జీవులుగానే రిటైర్డ్ అయ్యే వరకు ఉంటున్నారని రిటైర్డ్ అయిన తర్వాత కుటుంబ బాధ్యతలు వారి యొక్క 30 సంవత్సరాల ఆస్తి చూసుకుంటే ఎంతుంటుందో ఒకసారి ఆలోచించాలని ఈ విధంగా ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సిఫార్సులు చేయడం సరికాదని వేరే డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఇప్పుడిప్పుడే ఉద్యోగస్తుల యొక్క వేతనాలు పెరుగుతున్నాయి. ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలని పిఆర్సిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్, రాష్ట్ర నాయకులు బాదావత్ ప్రకాష్ నాయక్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్

# బాసర దేవస్థానంలో దర్శనాలు నిలిపివేత

**ముథోల్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

కేతుగ్రస్త చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని మంగళవారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయంతో పాటు ఉప ఆలయాలను మూసివేయనున్నట్లు ఆలయ స్థాన చార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున అమ్మవారి ఆలయతో పాటు ఉప అలయాలలో అర్చకులు, వేద పండితులు అభిషేక అర్చన పూజలు చేసి అమ్మవార్లకు నివేదన సమర్పించి ఉదయం 7 గంటలకు మూసివేయనున్నట్లు తెలిపారు. అనంతరం అదే రోజు సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయల ద్వారాలు తెరిచి గోదావరి జలాలతో మహా సంప్రోక్షణ నిర్వహించి అర్చకులు వేద మంత్రాలతో అభిషేక అర్చన పూజలు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.



# భోజనం బాగోలేదని విద్యార్థుల ఆందోళన

## చర్యలు తీసుకోవాలని గేటు ముందు బైఠాయింపు

**మంచిర్యాల, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులకు హాస్టల్ వార్డెన్ సరిపడా భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళనకు దిగిన ఘటన మంచిర్యాల జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జిల్లా కేంద్రంలోని సాయి కుంట ప్రభుత్వ బీసీ సమికృత బాలుర వసతి గృహంలో వార్డెన్ విద్యార్థులకు సరిపడా భోజనం అందించడం లేదని ఆదివారం వసతి గృహం గేటు బయట విద్యార్థులు ఆందోళనకు దిగారు. ప్రతిరోజు వార్డెన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వసతి గృహంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని దీంతో అనారోగ్యానికి గురవుతున్నామని అన్నారు. వసతి గృహంలో వార్డెన్ చెప్పిందే వినాలని ఆంక్షలు విధించినట్లు విద్యార్థులు చెబుతున్నారు. కడుపు మార్చుకుని కొన్ని కొన్ని రోజులలో పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని విద్యార్థులు వాపోయారు. హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని లేకపోతే గేటు బయట నుండి హాస్టల్ లోకి వెళ్ళేది లేదంటూ భీష్మించుకు కుర్చున్నారు.



# మెరిట్ స్కాలర్షిప్కు కుభీర్ విద్యార్థి ఎంపిక

**కుభీర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

కుభీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సైఫుల్ల ఖాన్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్కు ఎంపికయ్యారు. సైఫుల్ల ఖాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతూ గతేడాది నవంబర్లో నిర్వహించిననేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షక రాశాడు. సైఫుల్లా ఖాన్ ఎన్ఎంఎంఎస్కు ఎంపిక కావడంతో ఉన్నత చదువులకోసం 12వేల చొప్పున స్కాలర్షిప్ అందజేయనుంది.





## కమిషనరేట్ పరిధిలో

# సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఆదివారం కమిషనరేట్ కార్యాలయం నుండి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ పౌరులు మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో కి తీసుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధ ఆజ్ఞలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలాలతో ప్రవర్తించడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచి నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 3 నుంచి వచ్చేనెల 4 వరకు పలు సెక్షన్లు చేస్తూ పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందన్నారు. ఈ గడువు వరకు రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. తప్పనిసరి అయినప్పుడు ముందుగా పోలీసు అధికారుల నుండి అనుమతి తీసుకోవాలన్నారు. బందుల పేరిట సంస్థలు కార్యాలయాలు బలవంతంగా మూసివేయించేందుకు ఒత్తిడి, బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత(బి ఎన్ ఎస్ ) సెక్షన్ 223 హైదరాబాద్ నగర పోలీస్ చట్టం 1348 ఫసలి నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.

**డీజే,డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు....**

పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా మరియు శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గమనించామన్నారు. అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

# రాష్ట్ర మొదటి బహుమతి సాధించిన కిష్టాపూర్ విద్యార్థిని



**జన్నారం, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

ఇటీవల నిర్వహించిన ఫిజికల్ సైన్స్ రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఏ.అనన్య మొదటి ర్యాంకు సాధించి పాఠశాలకు మరొకసారి రాష్ట్రస్థాయిలో చక్కటి గుర్తింపు తెచ్చిందని విద్యార్థి ఎ. అనన్య ను గైడ్ టీచర్ కొట్టే రాజన్న ను ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ శ్రీ రమేష్ శుక్రవారం హైదరాబాదు నందు విద్యార్థికి గైడ్ టీచర్ కు మెమొంటో తో పాటు సర్టిఫికెట్ మరియు ప్రైజ్ మనీగా రూ×× మూడు వేలను అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గుండ రాజన్న తెలిపారు. పాఠశాలలో జరిగిన జాతీయస్థాయి సైన్స్ దినోత్సవం నందు జన్నారం ఫారెస్ట్ డివిజన్ అధికారి శ్రీ రామ్ మోహన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న గారు ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థితో పాటు విద్యార్థి యొక్క తల్లిదండ్రులను పాఠశాలలో సన్మానించారు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య , గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంగ, పాఠశాల ఉపాధ్యాయులు జాడి మురళి దాముక కమలాకర్, ఎ.గోవర్ధన చారి.బుచ్చి లింగయ్య ప్రకాష్,నగేష్, మణెమ్మ,జ్యోతిశీల, అశోక్, నరహరి శర్మ, కాంతయ్య, శ్రీనివాస్, వాసు, రజిత రాణి, సుస్మిత, అజీమ్. స్వప్న మరియు గ్రామస్తులు అభినందించారు.

# వడ్డీ వ్యాపారం పేరుతో కుచ్చుటోపీ



### రూ.1.58కోట్లతో బాధితులకు టోకరా
### బేకరీ షాపుతో వడ్డీ వ్యాపారం - నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

**మంచిర్యాల, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
వడ్డీ వ్యాపారం, ఇసుక దందా ముసుగులో చలామణి అవుతూ అమాయక ప్రజల నుంచి రూ.కోట్లు వసూలు చేసి ఉడయించిన మంచిర్యాల జిల్లా భీమారం మండల బేకరీ నిర్వహకుడిని ఎట్టకేలకు పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లా భీమారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి వెంకటేశ్వర్లు వివరాలను వెల్లడించారు. భీమారం మండల కేంద్రంలో బేకరీ నిర్వహిస్తూ అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని వడ్డీ వ్యాపారం ముసుగులో 62 మంది బాధితుల నుంచి రూ.కోటి 1.58 లక్షలు వసూలు చేసి బాధితులకు టోకరా వేసినట్లు తెలిపారు. అంతేకాకుండా తనకు ఇసుక క్వారీ వచ్చిందంటూ కొంతమందిని నమ్మించి వారి నుంచి లక్షల్లో వసూలుకు పాల్పడినట్లు నిర్ధారణ లో వెల్లడైనట్లు తెలిపారు. మండల కేంద్రంలో బేకరీ నిర్వహిస్తూ పరిచయంతో గ్రామాల్లోని కొంత మందిని మాయ మాటలు చెప్పి నమ్మించి కోట్ల రూపాయలు వసూలు చేయడంతో అనుమానం వచ్చిన కొంతమంది వ్యక్తులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిందితుడు శ్రావణ్ గౌడ్ స్థానికంగా అందరికీ సుపరిచితంగా ఉంటూ ఇసుక క్వారీ లాభాలు పంచుతానని ఎరవేస్తూ ఒక్కొక్కరి నుండి లక్షలు వసూలుకు పాల్పడ్డాడని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు శ్రావణ్ గౌడ్పై నిఘా ఉంచినట్లు తెలిపారు. బాధితులకు డబ్బులు తీసుకొని ఇచ్చిన గడువు ముగిసిన డబ్బులు ఇవ్వకపోవడంతో నిందితుని కూపి లాగినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. కేసు ఛేదనలో నిందితుడిని పట్టుకోవడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం సభ్యులను, ఎస్సైని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.



### భక్తిశ్రద్ధలతో గాయత్రి
## మహా యజ్ఞ పూర్ణాహుతి

**కాగజ్‌నగర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని న్యూ కాలనీలో ఆదివారం గాయత్రి మందిరంలో వైభవంగా 24 కుండముల గాయత్రి మహాయజ్ఞ పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ... గాయత్రి పరివారం గొప్ప ఆధ్యాత్మిక సమూహంగా ఎదిగి ప్రజల్లో వైదిక మరియు ఆధ్యాత్మిక సౌరభాలను పెంపొందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్ రావు, ఎస్పీయం జిఎం మాజేటి అనిల్ కుమార్, నాయకులు పొలాడి హనుమంతరావు, రామకృష్ణ, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన చెట్ల తొలగింపు



**ఆసిఫాబాద్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలంలోని రాజుర గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లను మోతుగూడ సర్పంచ్ బొట్టుపల్లి గోపాల్ ఆదేశాల మేరకు ఆదివారం వార్డు సభ్యుడు బోయిరే రాజేందర్, పంచాయతీ సిబ్బంది జేసీబీ సహాయంతో చెట్ల తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ... రహదారి ఇరువైపులా అధికంగా పెరిగిన చెట్లు, మొక్కలు వాహనదారులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, ప్రమాదాలకు కూడా ఆస్కారం ఉండటంతో ప్రయాణికుల భద్రత, సౌకర్యార్థమే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### కానిస్టేబుల్ కుటుంబానికి
## మిత్రుల ఆర్థిక సాయం

**బెల్లంపల్లి, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ముష్కే వెంకట్ కుటుంబానికి ఆయన మిత్రులు రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేసి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. 2000 బ్యాచ్ కు చెందిన వెంకట్ సహ పోలీసు ఉద్యోగులు సేకరించిన. రూ.2లక్షల చెక్కును ఆయన కుటుంబానికి అందించారు. తన మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా ఆపన్న హస్తం అందిస్తూ ఇదిరా స్నేహమంటే అని పోలీసుశాఖలో ఔరా అనిపించుకున్నారు.



# ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటా



**ఆసిఫాబాద్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని 15వ వార్డ్ కౌన్సిలర్ అబ్దుల్లా బిన్ అహేమద్ అన్నారు. ఆదివారం 15వ వార్డ్‌లో విశ్రాంత ఎంపిడిఓ రేగుళ్ల కృష్ణమూర్తి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కౌన్సిలర్ అబ్దుల్లా బిన్ అహేమద్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించిన 15వ వార్డు కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో నిర్మాణంలో ఉన్న రెండు మినీ కాల్వర్టు పూర్తి కాలేదని, వాటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ కాలనీ వాసులు, విశ్రాంత ఎంఆర్వో వనం రాజన్ బాబు, రిటైర్డ్ ఎంపీడీవో కృష్ణమూర్తి, కొంండ్ర రాజేశ్వర్, మిలింద్ కుమార్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, హరీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ స్వాగతం.. సన్మానం



**లక్ష్మణచాంద, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
సంవత్సరాలు ఆర్మీలో పలు హోదాల్లో దేశ సేవ చేసి శనివారం రిటైర్మెంట్ తీసుకున్న నరకట్ల భాస్కర్ ఆర్మీ జవాన్ కు ఆదివారం మిత్రులు బంధువులు పరిసర ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. భాస్కర్ నిర్మల్ శాంతినగర్ గ్రామవాసి తన విద్యాభ్యాసం శాంతినగర్ ప్రాథమిక పాఠశాల, వద్యల్ జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో జరిగింది. 1994-95 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన భాస్కర్ తదనంతరం ఆర్మీలో చేరాలని సంకల్పంతో శిక్షణ తీసుకొని ఆర్మీ జవాన్ గా సెలెక్ట్ అయ్యాడు. ఆనాటి నుంచి నేటి వరకు 24 సంవత్సరాలు నిరంతరంగా దేశ సేవకు అంకితమయ్యాడు. రిటైర్మెంట్ సందర్భంగా ఆయన చిన్ననాటి మిత్రులు వాద్యాల పాఠశాల ఆనాటి విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికి తన సన్మానం చేశారు తమ మిత్రుడు దేశ సేవకు అంకితమైన విషయాన్ని పలువురుతూ పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. భాస్కర్ మిత్రబృందం ఆయన బంధుమిత్రులు ఆనాటి ఉపాధ్యాయులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### జంగంపల్లి ఎర్రయ్య
## స్మారకార్థం క్రికెట్ పోటీలు

**బెల్లంపల్లి, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలం దుగ్నపల్లిలో జంగపల్లి ఎర్రయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను టీపీసీసీ రాష్ట్ర కోకన్వీనర్ నాతరి స్వామి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. 40 టీములు 12 రోజులుగా ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొంటాయి. కుటుంబ సభ్యులు జంగపల్లి చంద్రశేఖర్, దుగ్నెపల్లి మాజీ సర్పంచ్ భానయ్య, బట్వన్ పల్లి సర్పంచ్ రాజేష్, మాలగురిజాల కాంగ్రెస్ యూత్ నాయకులు శ్రీకాంత్, దుగ్నెపల్లి ఉపసర్పంచ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### నిర్మల్ మున్సిపల్ చైర్‌పర్సన్
## దంపతులకు సన్మానం

**నిర్మల్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
నూతనంగా ఎన్నికైన నిర్మల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పల గణేష్‌ను 1993-1996 బ్యాచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన మిత్రబృందం సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రుడు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రవణ్, శ్రీనివాస్, మధుకర్, కృష్ణ గౌడ్, శ్రీప్రియ, అనీఫా, విజయ, ఉషన్న, లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# కనుమరుగైనా..కనుపాపలై నిలిచారు



## నేత్రదానంతో మరో ఇద్దరికి వెలుగు - దివంగత అశోక కుమార్‌కు ఘన నివాళి
## మరణించినా జీవించిన ధన్యుడు - బెల్లంపల్లిలో నేత్రదాత సంస్మరణ సభ

**బెల్లంపల్లి, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణం బాబు క్యాంప్ బస్తీ నివాసి నేత్రదాత దాత దివంగత బింగి అశోక్ కుమార్ సంస్మరణ సభ స్థానిక పద్మశాలి భవన్‌లో జనహిత సేవా సమితి, సదాశయా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సదశయా ఫౌండేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాం రెడ్డి హాజరై నేత్రదాత బింగి అశోక్ కుమార్ చిత్రపటానికి నివాళి నివాళులర్పించారు. నేత్రదాత బింగి అశోక్ కుమార్ కుటుంబ సభ్యులు భార్య బింగి రాజ కుమారి, తల్లి బింగి వెంకమ్మ, కుమారులు కొడళ్ళు బింగి శ్రావణ్ కుమార్-తేజస్విని, బింగి సంతోష్ కుమార్-మౌనిక కుటుంబ సభ్యులని అభినందించి ప్రశాంస పత్రం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషికి మరణం తప్పదని జీవించినపుడు ఇతరులకి సహాయ పడాలని బింగి అశోక్ కుమార్ నేత్రదానం ద్వారా మరణించిన జీవిస్తూ వారి నేత్రాలతో ఈ ప్రపంచాన్ని చూస్తున్నారన్నారు. వారి స్ఫూర్తితో మరింత మంది నేత్ర అవయవ దానాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ నేత్రదాత బింగి అశోక్ కుమార్ కుటుంబ సభ్యుల స్ఫూర్తితో నేత్ర, అవయవ, శరీరాలు వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మురళి, బింగి సత్యనారాయణ, బింగిపోశం, సామాజిక కార్యకర్త గజేల్లి మోహన్, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి,ఉపాధ్యక్షులు హనుమాండ్ల రమాదేవి, కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్ బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## బాబ్లీ గేట్లు ఎత్తివేత

**ముథోల్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్రలోని గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లను మహారాష్ట్ర, తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు.. కేంద్ర జల వనరుల శాఖ అధికారుల సమక్షంలో ఆదివారం తెరిచారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏటా మార్చి ఒకటో తేదీన ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి గోదావరిలోకి 0.60 టీఎంసీల నీటిని వదులుతారు. ఇందులో భాగంగా ఆదివారం ఇరు రాష్ట్రాల అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు.

## ఇసుక లారీల పట్టివేత



**ముథోల్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్ర నుంచి బాసర మీదుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను బిదిరెల్లి గ్రామ సమీపంలో ఆదివారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. అనంతరం పోలీసులు లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పవన్ చంద్ర హెచ్చరించారు.

## కులమతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలి

**కాగజ్‌నగర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
కుల మతాలకతీతంగా శాంతియుతంగా పం డుగలను జరుపుకోవాలి డీఎస్పీ వహీదుద్దీన్ అన్నారు. ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు ముస్లిం పెద్దలు, చిరు వ్యాపారస్థులతో అవగాహన నిర్వహించారు. ఈ సందర్బంగా డీఎస్పీ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా నిర్ణీత సమయాల వరకు మాత్రమే దుకాణాలు తెరిచి ఉంచాలని, ఎలాంటి అనుమానిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.పవిత్రమైన రంజాన్ మాసాన్ని నియమ నిష్టలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. రూరల్ సీఐ కుమార స్వామి, ఎస్ఐలు సుధాకర్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.





## వ్యాయామ విద్య బలోపేతానికి చర్యలు

**ఆదిలాబాద్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
వ్యాయామ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని తెలంగాణ పిడి, పీఈటీల అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యాదవ భవనంలో నిర్వహించిన తెలంగాణ పిడి, పీఈటీల జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం డైరీ, క్యాలెండర్లను సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధూమర్ల నిరంజన్, వివిధ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని త్వరలోనే పాఠశాలలో వ్యాయామ విద్య బోధించేందుకు ప్రభుత్వం ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో సిలబస్ ప్రవేశపెట్టబోతుందని తెలిపారు.

**జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక...**
సమావేశంలో తెలంగాణ పిడి, పీఈటీల అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా సిహెచ్ కాంతారావు, ప్రధాన కార్యదర్శిగా స్వామి, కోశాధికారిగా సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులుగా గోపాల్, అశోక్, జాయింట్ సెక్రటరీలుగా మోహన్ సింగ్, వినోద్, గౌరవ సలహాదారుగా దయానంద్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పి.ఆర్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ రావు, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర రావు, పిడి, ఈటిల సంఘం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మొగులాల్, ఎన్నికల అధికారి శంకర్ నాయక్, పిఆర్టియు జిల్లా శాఖ నూర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్, కోశాధికారి ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**రెబ్బెన, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
రాజారాం గ్రామానికి చెందిన పూదరి కిరణ్ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలి



**ఆదిలాబాద్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు. సనాతన హిందూ ఉత్సవ సమితి చేపడుతున్న ధార్మిక కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదిలాబాద్‌లోని అశోక్ రోడ్, రాంనగర్, శాంతినగర్, ఖానాపూర్ తదితర కాలనీలకు చెందిన మహిళలు సమితిలో చేరారు. ఈ సం దర్భంగా సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి మాట్లాడుతూ... గత 13 సంవత్సరాలుగా తామ సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్తీక దీపోత్సవం, కుంకుమార్చన, దసరా ఉత్సవాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజల నుండి ఆదరణ లభిస్తుందన్నారు. తమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ కాలనీలకు చెందిన మహిళల తో పాటు మాజీ సైనికులు సమితి లో చేరి వారి చేయూత నివ్వడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కలరి విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది



**కాసిపేట, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
ప్రాచీన యుద్ధ కళ కలరి విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్ అన్నారు. ఆదివారం పల్లంగూడలో నిర్వహించిన సత్యధమ్మ ఉద్భవ ఉద్దమ్‌సింగ్ కలరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాచీన కళ మొదటి వార్షికోత్సవా నికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. అంతరించిపోతున్న ప్రాచీన కళను తెలంగాణలో సుస్థిర పరిచేందుకు ఉద్దమ్‌సింగ్ గత ఏడాది కాలంగా నిర్వహిస్తున్నారని, ఇది గొప్ప విషయమన్నారు. పిల్లలు, పెద్దలకు ఈ ప్రాచీనయుద్ధకళ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీని వల్ల ధార్మక జీవి తం మెరుగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు కలరి విద్యను నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో భా గంగా ఉదయం గ్రామంలో పిల్లలు, పెద్దలు భారీ ర్యాలీ నిర్వహించారు. పిల్లలు ప్రదర్శించిన యుద్ధకళ, కత్తి కర్రసాము, సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యశ్వంత్ మహారాజ్, సర్పంచులు దుస్స విజయ చందు, విజయ కుమార్, చందు, నవనందుల పుష్పలత, నాయకులు చందు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



# నిధులు మంజూరైనా.. ప్రారంభం కాని పనులు

**ఉట్నూర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

దేవుడు వరమిచ్చిన... పూజారి కరుణించని చందంగా మా రింది జిల్లాలోని ఏజెన్సీలోని వివిధ మండలాల్లోని మారు మూల గ్రామాల గిరిజనుల పరిస్థితి... గత ప్రభుత్వం మారు మూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యంతో పాటు వాగులపై కల్వర్టులు నిర్మించేందుకు కోట్లాది రూపాయలను మంజూ రు చేసింది. గత ప్రభుత్వం మంజూ రు చేసిన నిధులకు అప్పటి ప్రభుత్వం టెండర్లు పిలిచి గుత్తేకారులకు పనులు అప్పగించి మూడేళ్లు దాటిన నేటికీ ఎక్కడి పను లు అక్కడినే నిలిచిపోయి దర్శనమిస్తున్నాయి. తమ గ్రామాలకు కల్వర్టులు, రోడ్ల నిర్మాణానికి ప్రభు త్వం మంజూరు చేసిన నిధులతో పనులు ప్రారంభించాలని అధికారులకు, పాలకు లకు ప్రజలు విన్న వించిన పట్టించుకునే నాధుడు లేరని గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ, పంచా యతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌక ర్యంతో పాటు వాగులపై వంతెనల నిర్మాణాలు ప్రారంభించి వచ్చే వర్షాకాలంలోగా పూర్తిచేయా లని గిరిజనులు కోరుతు న్నారు. ఇంద్రవెల్లి మండలంలోని హర్కాపూర్ పంచాయితీ పరిధిలోకి వచ్చే మామిడి గూడ గ్రామానికి తారు రోడ్డుకు రూ.70 లక్షలు, వాగుపై వంతెన నిర్మాణానికి రూ. 3.50 కోట్లను గత ప్రభుత్వం మంజూరు చేసింది. తారు రోడ్డు పనులను తీసుకున్న గుత్తేదారు కొంత పని చేసి మధ్యలో వదిలేశారు. వంతెన నిర్మాణం పనులకు నేటికీ శ్రీకారం చుట్టలేదు. ఇంద్రవెల్లి మండలం గౌరవపూర్ పంచాయతీ పరిధిలోని చిత్తబట్ట గ్రామానికి తారు రోడ్డుతో పాటు వంతెన నిర్మాణానికి 2021-22లో గత ప్రభుత్వం రూ. 3.20 కో ట్లు మంజూరు చేసింది. పనులు తీసుకున్న గుత్తేదార్ పను లు ప్రారంభించడం లేదు. ఇప్పటికైనా పనులు ప్రారంభించి వంతెన పనులు పూర్తి చిత్తబట్ట గిరిజనులు కోరుతున్నారు. ఆదిలాబాద్ గ్రామీణ మం డలంలోని అత్తిగుట్టతో పాటు పలు పంచాయ తీల ప్రజలు నిత్యం ఇంద్రవెల్లి మండల కేం ద్రానికి రాకపోకలు సాగిస్తారు. మధ్య లో వాగు ఉండడం వల్ల అక్కడి గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ఉట్నూర్ మం డలంలోని వంక తుమ్మ, నర్సాపూర్ (జె), తదితర గ్రా మాలకు వెళ్లేందుకు వాగులు, వంకలు ఉన్నా యి. వాగులపై వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరైన నేటికీ పనులు ప్రారంభం కాలేదు. నార్నూర్, గాదిగూడ మండలాల్లోని మారుమూల గ్రామా లకు గిరిజన రాకపోకలు సాగించేందుకు వాగులు అడ్డంగా ఉన్నాయి.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**జన్నారం, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తిమ్మా పూర్ గ్రామ సర్పంచ్ గుగ్గులావత్ సంగీతా రవి నాయక్ వైద్య శిబిరం నిర్వాహకులు చిందం చంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో కరీంనగర్ సన్రైస్ హాస్పిటల్, యజమాని నూతి వెంకటేష్, చందు సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉ చిత వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలకు డాక్టర్ రమణి, డాక్టర్ దేవా శ్రీను ఆధ్వర్యంలో 152 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు గోళీలు అందించడం జరిగిందన్నారు. సమస్య తీవ్రంగా ఉన్న వారిని గుర్తించి కరీంనగర్ ఆసుపత్రికి వస్తే వారికి. ఉచితంగా చికిత్సలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు గంగాధర్, తిమ్మాపూర్ ఉపసర్పంచి వేముల నాగేష్, డైరెక్టర్ ప్రదీప్ నాయకులు జునుగురి మల్లయ్య, చిందం శ్రీనివాస్, దేవ రాజమౌళి వార్డు సభ్యులు బోర్లకుంట శివశంకర్, చిందం స్వప్న, పెరుగు కృష్ణవేణి, అజ్మీరా దేవిక, డాక్టర్ మల్లేష్ గోవింద నాయక్ , ప్రోగ్రాం మేనేజర్ కొంతం రాజశేఖర్, కోఆర్డినేటర్ సతీష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్‌కు సన్మానం

**ఆసిఫాబాద్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కుడు మోయిన్ ఘనంగా సన్మానించారు. ఎండీ అహ్మ ద్‌కు పూలమాల వేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోయిన్ మాట్లాడుతూ బీఆ ర్ఎస్ పార్టీ హయాంలోనే పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని మైనార్టీ ముస్లిం వర్గానికి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**బోథ్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని కన్గుట్ట గ్రామంలోని శబరిమాత ఆశ్రమ భక్తుల కోరిక మేరకు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే స్పందించి, షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ నిర్మాణ పనులు సోమవారం నుండి ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### మినరల్ వాటర్ ప్లాంట్లలో ఆకస్మిక తనిఖీలు
### సీఐ బాలాజీ వరప్రసాద్

**ఆసిఫాబాద్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ పట్టణంలోని మినరల్ వాటర్ ప్లాంట్లపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణ పరిధిలో ఉన్న 13 మినరల్ వాటర్ ప్లాంట్లను సీఐ బా లాజీ వరప్రసాద్ ఆదివారం స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీలు జిల్లా ఎస్పీ నితిక పంత్, ఏఎస్పీ చిత్త రంజన్ ఆదేశాల మేరకు చేపట్టినట్లు సీఐ బాలాజీ వం ప్రసాద్ తెలిపారు. ప్రతి ప్లాంట్‌లో లైసెన్స్‌లు, నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత పరిస్థితులను క్షుణ్ణంగా పరి శీలించినట్లు పేర్కొన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహించాలంటే తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేకుండా ప్లాంట్ నడిపితే వాటిని సీజ్ చేసి నిర్వాహకులపై కఠిన చట్టప రమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యత ప్రమాణాల విషయం లో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.



# ఎస్సీ వర్గీకరణ అమరవీరులకు ఘన నివాళులు



**జన్నారం, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

జన్నారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండూరి ప్రభుదాస్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావులు అసువులు బాసిన తర్వాతనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది అన్నారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ సోదరులకు ఎంతో లాభం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంగం రవి, కోశాధికారి మంద రాజేష, జిల్లా నాయకులు ఇందయ్య, రమేష్, ప్రవీణ్, ప్రశాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎఫ్ ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం




**జన్నారం, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని రోటి కూడా గ్రామానికి చెందిన గోనే ప్రభాకర్ రిటైర్డ్ ఆర్మీ జవాన్ బిఎస్ఎఫ్ కు ఆదివారం మండల అంబేద్కర్ సంఘ నాయకులు దళిత సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గోనె ప్రభాకర్ గత 16 సంవత్సరాలుగా ఆర్మీ జవాన్ గా విధులు నిర్వహించి శనివారం పూణేలో రిటైర్మెంట్ తీసుకొని తన స్వగ్రామమైన జన్నారం మండలంలోని రోటి గూడ గ్రామానికి ఆదివారం బయలుదేరారు. సందర్భంగా ప్రభాకర్ను పలు సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రభాకర్ కుటుంబ సభ్యులతో సహా అందరికీ శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్ మార్కెట్ కమిటీ మాజీ చైర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండూరి ప్రభుదాస్ దోమల రమేష్ మామిడిపల్లి ఇందయ్య బోర్లకుంట ప్రభుదాస్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ లేక గర్భిణీల గగ్గోలు




**బజార్‌హత్నూర్,మార్చి 1(ప్రభాత సమాచారం)**
బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం వల్ల మారుమూల గిరిజన గ్రామాల గర్భిణీ మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర వైద్య పరీక్షల కోసం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి రావడం వల్ల సమయం, రవాణా భారంతో పాటు శారీరకంగా కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ముప్పై గ్రామ పంచాయతీల ప్రజలు నిత్యం బజార్ హత్నూర్ పీహెచ్‌సీని ఆశ్రయించి వైద్య సేవలు పొందుతున్నారు. అయితే గర్భిణీ స్త్రీలకు అత్యంత కీలకమైన స్కానింగ్ సదుపాయాలు లేకపోవడంతో ఈ ఆసుపత్రి సేవలు అసంపూర్తిగా మారాయని మహిళలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ఆరోగ్య పరీక్షలు ఇక్కడ నిర్వహించిన, స్కానింగ్ కోసం మాత్రం తప్పనిసరిగా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాలకు సరైన రహదారి వసతులు లేకపోవడం వల్ల ముందుగా మండల కేంద్రానికి చేరుకోవడమే కష్టమవుతుండగా, అక్కడి నుంచి ఆదిలాబాద్ వెళ్లాలంటే మరింత అవస్థలు పడాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. గర్భధారణ సమయంలో తరచూ ప్రయాణాలు చేయడం వల్ల తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గైనకాలజిస్ట్ వైద్య అధికారి కూడా లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. నిపుణ వైద్యుడు ఉంటే చిన్న చిన్న సమస్యలకే జిల్లా కేంద్రానికి పరుగులు తీయాల్సిన అవసరం ఉండదని గర్భిణీ స్త్రీలు తెలిపారు. రానున్న వేసవి కాలంలో వేడి తీవ్రత పెరగనుండటంతో ప్రయాణాలు మరింత కష్టంగా మారతాయని, ఇది తమకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వారు అన్నారు. కావున సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బజార్ హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు గైనకాలజిస్ట్‌ను నియమించి మౌలిక వైద్య వసతులు మెరుగుపరచాలని మారుమూల గిరిజన మహిళలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇది అమలైతే గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందడంతో పాటు తల్లి, శిశు ఆరోగ్య భద్రత మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఎలుకపల్లి గ్రామంలో
## చేతిపంపునకు మరమ్మత్తులు

**బెజ్జూర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని ఎలుకపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి ఆదివారం చేతి పంపు మరమ్మత్తులు చేయించారు. అసలే వేసవికాలం ప్రారంభం కావడంతో చేతిపంపు చెడిపోయి తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని కాలనీ ప్రజలు తెలపడంతో వెంటనే సానుకూలంగా స్పందించి చేతిపంపుకు మరమ్మత్తులు వార్డు సభ్యులు రామడుగుల రమేష్ దగ్గర ఉండి బాగు చేయించారు. చేతి పంపు బాగు చేయించి సమస్య పరిష్కరించినందుకు కాలనీ ప్రజలు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మట్కా స్థావరంపై పోలీసుల దాడి



**కాగజ్‌నగర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ గాంధీ పార్క్ చౌక్ వద్ద జరుగుతున్న నిషేధిత మట్కా జూదంపై సమాచారం అందుకున్న ఎస్ఐ సుధాకర్, తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఒక ఆటోలో బెట్టింగ్ ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 10,400 నగదు, మట్కా చిట్టీలు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక ఆటో, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు నిషేధిత ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మట్కా జూదంపై సమాచారం ఇవ్వాలని కోరారు.

## క్షణికావేశంలో ఆత్మహత్య

**దహెగాం, మార్చి 1 (ప్రభాత సమాచారం)**



మద్యం మత్తులో భార్యతో గొడవపడిన క్షణికావేశంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. దహెగాం మండలంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెం దిన నాయిని విష్ణు (25) కు కుమురం భీం ఆసి ఫాబాద్ జిల్లా దహెగాం మండలం బొప్పురం గ్రామా నికి చెందిన సుమలతతో రెండేళ్ల క్రితం వివాహమైంది. కూలీ పనిచేసుకుని విష్ణు జీవనం సాగిస్తు న్నాడు. రెండురోజుల క్రితం బొప్పురంలో జరిగిన వివాహానికి వచ్చాడు. కోటపల్లి మండ లం మల్లంపేటలో శనివారం రిసెప్షన్‌కు భార్యతో కలిసి వెళ్లాడు. ఆదివారం తెల్లవారుజామున బొప్పురం చేరుకుని మద్యం మత్తులో భార్యతో గొడవపడ్డాడు. అనంతరం బహిర్భూమికని వెళ్లి గ్రామ సమీపంలోని ఎర్రచందనం తోటలో చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుడి తమ్ముడు నాయిని క్రిష్ణ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ముళ్ల పొదల్లో పేదల భూమి..!



**కుభీర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వానికి ఇంటి స్థలం ఇవ్వడం భారంగా మారడంతో సొంత ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు రూ.5లక్షలు ఇందిరమ్మ పథకం కింద అందించి ప్రోత్సహిస్తోంది. ఉన్న స్థలాల్ని నిరుపేదలకు చూపించక దశాబ్దాల కాలంగా కాలయాపన చేస్తున్న వైనం ఇది. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని బాకోట గ్రామశివారులో 1993లో అప్పటి ప్రభుత్వం 10ఎకరాల 10గుంటల భూమిని సౌనా, బాకోట గ్రామాల ముంపు బాధితులకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చేందుకు కొనుగోలు చేసింది. 33ఏళ్ళు కావస్తున్నా.. ఇరు గ్రామాల లబ్దిదారులకు పక్కాగా ఇళ్ల స్థలాలు చూపించకపోవడంతో పేదలు నిరాశ పడుతున్నారు. దశాబ్దాలుగా ముళ్లపొదల్లోనే పేదల భూమి ఉండడంతో ప్రభుత్వాల ఆశయాలు నీరు గారుతున్నాయని పలువురు వాపోతున్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సొంత ఇంటి కల నెరవేరడం లేదనే విమర్శలున్నాయి. ఎల్ల కాలంగా ఎవరు పట్టించుకోకపోవడంతో భూమి కబ్జాక గురయ్యే అవకాశాలు ఉన్నాయని పలువులు అంటున్నారు. బాకోట గ్రామానికి స్మశాన వాటిక స్థలం లేదు. గత జూలైలో గ్రామవ్యక్తి మరణించడంతో ఈ స్థలంలో కర్మకాండలకు ఏర్పాట్లు చేస్తుండగా ప్లాట్ల కేటాయింపులో ఈ స్థలం ఎవరికి వస్తుందోనని కొందరు అడ్డుకున్నారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు బంధువులు ధర్నాకు దిగారు. గతంలో మృతి చెందిన మా కుటుంబ సభ్యున్ని కూడా ఇక్కడే కర్మకాండ చేశాం అంటూ వాపోయారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో సమస్య సద్దుమణిగింది. పేదలకు ఇంటి నిర్మాణాల కోసం కేటాయించిన భూమిని దశాబ్దాలకాలంగా అధికారులు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నామని నిరుపేదలు వాపోతున్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ఇరు గ్రామాల లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను చూపించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

# చెట్టును ఢీట్టిన బైక్.. ఇద్దరి మృతి



**ఉట్నూర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
ద్విచక్రవాహనం చెట్టును ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ధనోర సమీపంలో జరిగింది. ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. ఉట్నూరు మండలం సాలెవాడకు చెందిన నైతం జంగుబాయి (62), ఆదిలాబాద్ జిల్లా కేంద్రం కొమురం భీం కాలణికి చెందిన యువకుడు ఆడ విజయ్ (28).. ఆదిలాబాద్ నుంచి ఇంద్రవెల్లి వైపునకు ద్విచక్ర వాహనపై బయలుదేరారు. ఇంద్రవెల్లి మండలం ధనోర సమీపంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.



## యువత క్రీడాల్లో రాణించాలి

**బెజ్జూర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని హేటిగూడ గ్రామంలో ఉప సర్పంచ్ రాచకొండ ఆదర్శ్ యువతకు వాలీబాల్ కిట్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిఠల్ ఆదేశానుసారం మండలంలోని ఏటిగూడ గ్రామంలో వార్డు సభ్యులు సడమేక రాకేష్ తో కలిసి వాలిబాల్ కిట్ అందించినట్లు పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడాలపై మక్కువ చూపెట్టాలన్నారు. క్రీడలు మానసిక శారీరక మనోధైర్యాన్ని పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగడానికి క్రీడలను వేదికగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు శ్రీకాంత్, జలపతి సందీప్, రాకేష్ మహేష్, సాయి, స్వామి, ఉమేష్, తదితరులు ఉన్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

**రెబ్బెన, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపం చెందినభర్త ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రెబ్బెన మండలంలోని చిలుకమర్రి గూడకు చెందిన పదరి కిరణ్ (37)కు ఆసి పాబాద్ మండలంలోని ఇదులవాడకు చెందిన సరితతో గత 13 ఏళ్ల వివాహమైంది. ఈ దంప తులకు 12 ఏళ్ల కూతురు ఉంది. వ్యవసాయంతో పాటు అప్పుడప్పుడూ లారీ క్లీనర్గా కిరణ్ పనిచేసేవాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. తరచూ భార్యతో గొడవపడే వాడు. మద్యం మానేయడాలని నచ్చజెప్పే ప్రయత్నం చేస్తే తల్లి తారక్కను సైతం ఇబ్బందులకు గురిచేసేవాడు. గొడవలకు తాళలేక మూడు నెలల క్రితం సరిత పుట్టింటికి వెళ్లింది. మద్యానికి బానిసగా మారడంతోపాటు భార్య కాపురానికి రావడం లేదని కిరణ్ మనస్తాపం చెందాడు. శనివారం రాత్రి ఇంటి పక్కన ఉన్న రేకులషెడ్డులో తాడుతో ఉరేసుకున్నాడు. సమాచారం అందుకున్న ఎస్సై ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు.

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఇరాన్‌పై అమెరికా దాడితో గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందడంతో ప్రతిగా ఇరాన్ భారీ దాడులకు దిగింది. అమెరికా బేస్ క్యాంపులు, మిత్రదేశాలపై ఇరాన్ మిసైల్స్‌తో విరుచుకుపడుతోంది. ఇప్పటికే దోహా, బెహ్రాయిన్, ఖతార్, యూఏఈ, కువైట్, జోర్డాన్, దుబాయ్ తదితర దేశాల్లోని అమెరికా బేస్ క్యాంపులపై ఇరాన్ దాడులు చేస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం వెళ్లిన నిర్మల్ జిల్లా వాసులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు.** దాడులతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియడం లేదని జిల్లాకు చెందిన పలువురు ఫోన్‌లో వివరించారు. ఇల్లు వదిలి బయటకు రావద్దన్న ప్రభుత్వాల సూచనలు పాటిస్తున్నామన్నారు. ఖతార్‌లో ఉద్యోగులకు కంపెనాలు వర్క్‌ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని ఇవ్వగా, విద్యార్థులకు జరుగుతున్న సీబీఎస్‌సీ పరీక్షలను అక్కడి ప్రభుత్వం వాయిదా వేసినట్టు తెలిపారు. మరో వైపు తమవారు ఎలా ఉన్నారోనని అనుక్షణం వారి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు వారి కుటుంబ సభ్యులు.




# బిక్కుబిక్కుమంటూ..!




- గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న వలస కార్మికుల భయాందోళన
- ఇరాన్ దాడులతో అనుక్షణం భయం భయం
- ఖతార్, దుబాయ్, కువైట్‌లో జిల్లా వాసులు
- బాంబుల మోతతో 'వలస' కుటుంబాల్లో ఆందోళన
- ఫోన్‌లు, వీడియోకాల్‌ల ద్వారా ఆరా తీస్తున్న వైనం
- సురక్షితంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం..
- బయటకు వెళ్లొద్దని ఆయా దేశాల ప్రభుత్వాల సూచన
- బంకర్లలో తలదాచుకున్న ఉమ్మడి జిల్లా వాసులు
- టెల్ అవీవ్‌లో, కువైట్, బ్రహెయిన్ ఆదేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిర్మల్ జిల్లా, ఆర్మూర్, నిజామాబాద్ కార్మికులు
- ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లో తెలుగు వాళ్లు అప్రమత్తంగా ఉండాలి
- ఆ దేశాల్లోని ఎంబసీలతో సంప్రదింపులు జరపాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

ఇరాన్‌పై అమెరికా దాడితో గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందడంతో ప్రతిగా ఇరాన్ భారీ దాడులకు దిగింది. అమెరికా బేస్ క్యాంపులు, మిత్రదేశాలపై ఇరాన్ మిసైల్స్‌తో విరుచుకుపడుతోంది. ఇప్పటికే దోహా, బెహ్రాయిన్, ఖతార్, యూఏఈ, కువైట్, జోర్డాన్, దుబాయ్ తదితర దేశాల్లోని అమెరికా బేస్ క్యాంపులపై ఇరాన్ దాడులు చేస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం వెళ్లిన జిల్లా వాసులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. దాడులతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియడం లేదని జిల్లా కు చెందిన పలువురు ఫోన్‌లో వివరించారు. ఇల్లు వదిలి బయటకు రావద్దన్న ప్రభుత్వాల సూచనలు పాటిస్తున్నామన్నారు. ఖతార్‌లో ఉద్యోగులకు ఆయా కంపెనాలు వర్క్‌ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని ఇవ్వగా, పది, ఇంటర్ విద్యార్థులకు జరుగు తున్న సీబీఎస్‌సీ పరీక్షలను అక్కడి ప్రభుత్వం వాయిదా వేసినట్టు తెలిపారు.

**పరిస్థితులపై ఆరా...**

ఆయా దేశాల్లో పరిస్థితులపై ఎన్‌ఆర్ఐ వ్యవహారాలశాఖా మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని, నిత్యం సమీక్షిస్తున్నామని మంత్రి చెప్పారన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆయా దేశాల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్షిస్తోందని, ప్రవాసుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి హామీ ఇచ్చారన్నారు. నిర్మల్‌తో పాటు ఉమ్మడి జిల్లాలకు చెందిన పలువురు దుబాయ్‌లో ఉండడంతోవారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాకు చెందిన వందల మంది ఉద్యో గాలు, వ్యాపారాల నిమిత్తం గల్ఫ్ దేశాల్లో నివస్తున్నారు.

**బంకర్లలో తలదాచుకున్న తెలంగాణ వాసులు...**

మిస్సైళ్లు, డ్రోన్లతో మధ్యప్రాచ్యం అట్టుడికిపోతోంది. ఇరాన్ లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా.. ఈ రెండు దేశాలే లక్ష్యంగా ఇరాన్ భీకర దాడులకు పాల్పడుతుడోంది. దీంతో ఆ దేశాలకు వలస వెళ్లిన ప్రజలు క్షణం క్షణం భయం గుప్పిట్లో జీవిస్తున్నారు. ముఖ్యంగా నిజామాబాద్‌కు చెందిన పలువురు ఇజ్రాయెల్‌లో చిక్కుకున్నారు. టెల్ అవీవ్‌లో ఆర్మూర్ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యుద్ధ భయంతో బంకర్లలో తలదాచుకున్నారు. ఈ విషయాన్ని బంధువులకు వీడియోల ద్వారా బాధితులు తెలియజేశారు. వారు తలదాచుకున్న చోటుకి ఇప్పటివరకు ఎనిమిది మిస్సైళ్లు దూసుకొచ్చాయని వీడియోల ద్వారా చెప్పుకొచ్చారు. మరోవైపు.. ఇరాన్, ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయిన తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అందరినీ స్వదేశానికి రప్పించాలని కోరారు. గల్ఫ్ కార్మికులు ఎవరూ ఆందోళన చెందవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఎవరికి ఏ ఇబ్బంది తలెత్తినా తక్షణమే ఇన్ఫామ్ చేయాలని సూచించారు. సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఇంటికే పరిమితమయ్యాం...**

**ఉసిరికల రాజా రమాపద్మజ, ఖతార్ తెలుగు అసోసియేషన్ అడ్వైజరీ సభ్యురాలు**

ఖతార్‌లోని ఆల్కోర్‌లో ఉంటున్నాం. ఇక్కడ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుమారు 30 వేల మంది ఉన్నారు. గత రాత్రి నుంచి ఆల్కోర్ చుట్టుపక్కల భారీ శబ్దాలు వినిపిస్తున్నాయి. 25 కిలో మీటర్ల దూరంలో ఉన్న బేస్ క్యాంపులపై దాడులు జరుగుతున్నాయంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇంట్లోనే ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మినహా బయటకు రావద్దని సూచించింది. విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాస్‌లు ప్రారంభించారు. పది, ఇంటర్ సీబీఎస్‌సీ పరీక్షలను వాయిదా వేశారు. పెద్ద కంపెనీలు ఉద్యో గులకు వర్క్‌ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తప్పుడు మెసేజ్‌లతో ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ సూచనలను పాటించాలని భారత ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం నిత్యావసర సరుకులకు ఇబ్బంది లేదు. పెద్దషాపులు 24 గంటలు తెరిచి ఉంచేలా చర్యలు తీసుకున్నారు. గ్రూపుల్లో ప్రభుత్వ సూచనలను ఎప్పటికప్పుడు పోస్ట్ చేస్తున్నాం. భయాందోళన పరిస్థితులున్నప్పటికీ ప్రభుత్వ చర్యలతో కాస్త ఉపశమనం దక్కింది.

**ఇంటికి దగ్గరలోనే బాంబులు...**

**బి.జయసూర్య, సీనియర్ డిజైనర్ ఏ1 టైర్ కంపెనీ, దుబాయ్**

దుబాయ్‌లో గత రాత్రి నుంచి దాడులు జరుగుతున్నాయి. ఇంటికి సమీపంలోనే బాంబులు పడుతుండడంతో భయాందోళన చెందుతున్నాం. విపరీతమైన శబ్దాలు, దుర్వాసన వెలువడుతోంది. ప్రస్తుతానికి విద్యుత్, నీరు, ఆహారానికి ఇబ్బందులు లేవు. ఫోన్ సిగ్నల్స్ ఉన్నాయి. కానీ, ఎప్పుడు ఏంజరుగుతుందో తెలియడం లేదు. ఎవరూ బయటకు రావద్దని ప్రభుత్వం సూచించింది. కొద్దిసేపటి క్రితం ఇంటికి సమీపంలోనే పెద్ద బాంబు పడిన శబ్దం వచ్చింది. బయటి నుంచి తెప్పించుకునే పార్సిల్స్‌కు బ్రేక్ పడింది.

**యుద్ధ విమానాలతో ఆందోళన**

**కలిశెట్టి గణేష్, అబుదాబి, రుయాస్**

ఇక్కడి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మేమున్న ప్రాంతానికి కొద్దిదూరంలో బాంబులు పడిన శబ్దాలు వినిపిస్తున్నాయి. ఎయిర్‌జెట్‌లు, యుద్ధవిమానాలు శరవేగంగా తిరుగుతున్నాయి. ప్రస్తుతం ఆహారానికి, విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేవు. బయటకు రావద్దని అధికారులు ఆదేశాలిచ్చారు. రూములకే పరిమితమయ్యాం. ఏం జరుగుతుందో తెలియడం లేదు. భారత ప్రభుత్వం ఇక్కడి అధికారులతో మాట్లాడిందని చెబుతున్నారు. సుమారు పది వేల మంది ప్రవాస భారతీయులమున్నాం.

**కొన్ని ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు....**

సౌదీ అరేబియాలోని రబీగ్ ప్రాంతంలో పెట్రో కెమికల్ కంపెనీ లో పనిచేస్తున్నాం. ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో కొన్నిచోట్ల నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయి. గగనతలం మూసివేత కారణంగా కంపెనీలో విధులు నిర్వహిస్తున్న వారు తమ స్వస్థలాలకు వెళ్లడానికి ప్రస్తుతం అవకాశం లేదు. మేమంతా సురక్షితంగానే ఉన్నాం. విధులకు కూడా హాజరవుతున్నాం. ఎటువంటి ఇబ్బంది లేదు.

## ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లోని..

## తెలుగు వాళ్లు అప్రమత్తంగా ఉండాలి

### ఆ దేశాల్లోని భారత ఎంబసీకాన్సులేట్‌లతో సంప్రదింపులు జరపాలి

### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన

అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోన్న నేపథ్యంలో ఇరాన్‌తో పాటు గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్టు వస్తున్నట్టు వస్తున్న వార్తల దృష్ట్యా భద్రతా మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాలని కోరారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నదని పేర్కొన్నారు. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని తెలిపారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్‌లతోనూ సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారని ఆయన కార్యాలయం ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

**గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: మహేశ్ గౌడ్**

గల్ఫ్‌దేశాల్లో నివసిస్తున్న తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచించారు. అవసరమైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకుని తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.







# పచ్చని అడవిలో రంగుల పున్నమి

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

హోలీ పండుగ వచ్చిదంటే చాలు ఆదిలాబాద్ అడవుల్లో సంబరాలు అంబరాన్ని అంటుతాయి. గిరిజనులు ఆడే ఆటపాటలు లంబాడీ, ఆదివాసుల రంగుల వేడుకలు అడవికే అందానిస్తుంది. అడవులతోనే మమేకమైన ఆదివాసుల సహజమైన జీవనశైలికి దురాడీ కోౖబె (కుడుకుల) పండగ అద్దం పడుతుంది. ఆదిమ గిరిజన గూడాల్లో అట్టహాసంగా జరుగుతున్న ఈ పండుగను రంగుల పున్నమిగా భావిస్తారు. లంబాడీలు ఘనంగా జరుపుకునే ధూండ్ మరింత అట్టహాసంగా ఆకట్టుకుంటోంది. హోళి పండుగ గిరిజనుల అభిమాన పండుగ. అడవుల జిల్లా ఆదిలాబాద్ లో ఆదివాసీలు, లంబాడాలు అత్యంత ఉత్సాహంగా జరుపుకునే ప్రకృతి పండుగ. ఈ పండుగకు వారు చేసే సందడి అంతా ఇంతా కాదు. ఫాల్గుణ మాసం చంద్ర దర్శనం మొదలుకొని ఫాల్గుణ శుక్ల పౌర్ణమి వరకు వెన్నెల రాత్రుల్లో ఆడే ఆట పాట కొట్లాట అన్ని కొత్తగానే దర్శనమిస్తాయి. పండుగకు నెల ముందు నుంచే ప్రకృతిలో దొరికే ఆకులు, అలములు, గోగు పూలను తెచ్చి రంగుల్ని తయారుచేసుకుంటారు. పచ్చని ప్రకృతిలో లభించే స్వచ్ఛమైన గోగుపూల నుండి తీసిన రంగులతోనే హోళీ పండుగ జరుపుకోవడం గిరిజనుల తరతరాల సంప్రదాయం. హోళీ పండుగ జరుపుకోవడంలో ఆదివాసీల ఆచారం విభిన్నం. గ్రామ పటేల్ , దేవాలరికి కుడక ఇస్తేనే గూడెంలో కొనసాగుతున్నట్టు లెక్క, లేదంటే.. ఆ వ్యక్తులు ఆ కుటుంబాలు గూడెంతో ఎలాంటి సంబందాలు లేవని భావిస్తారు. దీనినే దురాడీ కోౖబే ( కుడుకల ) పండుగ అని పిలుస్తారు ఆదివాసీ గిరిజనులు. హోలీ పండుగ వేళ ఆదివాసులు ఈ దురాడీ కోౖబె పండుగను మూౖడోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. పున్నమికి ఒకరోజు ముందు, ఆ తర్వాత రోజు కూడా ఉత్సవాలు జరుపుతారు. ఈ సమయంలో తమ ఆరాధ్య దైవంగా భావించే "మాతరి", "మాౖతే "లను ఘనంగా పూజిస్తారు. అందులో భాగంగా సంప్రదాయబద్ధంగా వాయిద్యాల నడుమ దేవతలను ఆదివాసులు తమ ఇంటికి తీసుకెళ్లి మొక్కులు తీర్చుకుంటారు. గూడాల్లో ఇల్లిల్లు తిరిగిన అనంతరం మాతరే, మాౖతే దేవతలను గ్రామ పొలిమేరలకు తీసుకువెళ్తారు. ఆ తర్వాత గూడెంలో ఉండే వాళ్లంతా

- గిరిజన గూడెల్లో వింతైన సంబురాలు..
- నేడు పులారా.. రేపు దురాడి
- డోలు బాజాలతో తరలివెళ్లనున్న ఆదివాసీలు
- పచ్చని అడవిలో ఏళ్లుగా వస్తున్న ఆచారం..
- సంప్రదాయబద్ధంగా కాముడి దహనం
- కర్రల యుద్ధం.. కుడుకల పండుగ..
- ఆదివాసీ గిరిజన హోలీలో ఇదో ప్రత్యేక లోకం!

ఒక్కొక్కరు ఒక కుడుక తీసుకువెళ్లి గ్రామ పటేల్ కు ఇస్తారు. అలా ఆరోజు ఆయన వద్దకు ఎన్ని కుడుకలు వస్తే ఆ గూడెంలో అంత జనాభా ఉన్నట్టు పరిగణిస్తారు. తన వద్దకు వచ్చే వారందరికీ పటేల్ చక్కరి పేర్లను ఇచ్చి రంగుల పున్నమి శుభాకాంక్షలు తెలుపుతారు. మాతారి మాతరల్ కాముని దహనం చేసిన బూడిదను ఇతరులు దొంగలించకుండా ఉండడానికి ప్రత్యేకంగా జాగరణ చేస్తారు. ఇతర గ్రామస్తులు ఈ బూడిదను దొంగలించే ప్రయత్నం చేస్తారు. ఇది వారి ఆచారంలో ఓ భాగం. కాముడి బూడిదను తీసుకెళ్లి తమతమ ఇళ్ల ముఖద్వారం ఎదుట చల్లుతారు. ఇలా చల్లడం వల్ల బయట శక్తులు ఇళ్లలోకి ప్రవేశించవని ఆదివాసీల అపారా నమ్మకం. ఆదివాసీల హోలీ అలా సాగితే గిరిజనుల్లోని లంబాడా సామాజిక వర్గంలో హోలీ మరింత విభిన్నంగా సాగుతుంది. ఓ వైపు పురుషులు.. మరోవైపు మహిళలు.. ఇద్దరి చేతుల్లో కర్రలు. ఇదేదో సంకుల సమరం కాదు. సంప్రదాయ గిరిజన హోలీ వేడుకల్లో ఒక దృశ్యం. పూర్వం గిరిజనుల్లో నేనావత్ వర్గానికి సంతానం కలగకపోవడంతో వారు హోలీ దేవతను మొక్కుకున్నారని.. అప్పుడు పిల్లలు పుట్టారని గాథ. నాటి నుంచి వీరు హోలీ వేడుకలు ఇలా ఘనంగా జరుపుకొంటారు. గుడారాలు వేసి వాటి ముందు కడావ్ (కడాయి) పెట్టి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీస్తారు. కడావ్‌ను ఎత్తుకెళ్లేందుకు మగవారు వస్తే.. వారిని అడ్డుకొనేందుకు మహిళలు కర్రలతో దాడులు చేస్తారు. అటు ఆదివాసీల ఆటపాటలు ఇటు లంబాడాల నృత్యాలు అడవుల జిల్లాలో కన్నుల పండుగగా కనిపిస్తాయి. సుఖదు:ఖాల్ని పంచుకొనే ఏకత గిరిజనుల్లో మాత్రమే కనిపిస్తుందనడానికి ఈ వేడుకలే నిదర్శనం. ఏజెన్సీలో ఆదివాసీలు జరుపుకునే





ప్రతి పండుగకు ప్రత్యేక ఆచారం ఉంటుంది. హోలీ పండుగను ఆదివాసీ ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. హోలీ పండుగ నేపథ్యంలో ఆదివాసీ గూడాల్లో కుటుంబ సభ్యులు గూడెంలో ఉన్నట్లుగా ఖచ్చితంగా కుడకను గ్రామ పెద్దకు ఇవ్వాల్సిందే.. లేదంటే గ్రామంలో లేనట్లే.. ఈ ఆచారాన్ని ఆదివాసీలు తరతరాల నుండి కొనసాగిస్తూ వస్తున్నారు. అడవులే ఆయువు పట్టుగా జీవించే అడవి బిడ్డలు ఆదివాసీ గూడాల్లో దురాడీ (కామడి దహనం) వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కాపాడుకుంటూ వస్తున్నారు. ఈ సంప్రదాయాల ప్రకారం ఈ వేడుకలను రెండు రోజులపాటు ఎంతో ఉత్సాహంగా జరుపుకోనున్నారు.

**కుడక ఇవ్వాల్సిందే..**

కాముని పౌర్ణమిని పురస్కరించుకొని కొద్ది రోజులుగా గిరిజన గుడాల్లో నిర్వహిస్తున్న చిన్నారుల కోలాటాలు కామదహనంతో ముగిస్తాయి. గుడాల్లో సోమవారం రోజున దురాడి (కాముడి దహనం) ఉత్సవం ఘనంగా నిర్వహిస్తారు. కాముడు దహనమైన బుడిదతో మరుసటి రోజున హోలీ వేడుకలు జరుపుకోవడం అడవి బిడ్డలకు ఆనవాయితీగా వస్తుంది. దురాడీ ఉత్సవం రోజున ఆదివాసీ గుడాల్లో గడగడప(ఇంటింటి)కి ఒక్కో కుడకను ఆయా కుటుంబ సభ్యులు పటేల్(గ్రామ పెద్ద) ఇంటికి తెచ్చిస్తారు. వలస వెళ్లిన వారు కూడా ఈ పండుగకు తప్పక గూడెం చేరుకుంటారు. లేదంటే వారి గడపకు గుడాంలో లెక్క ఉండదు.

**కాముడు దహనం..**

కాముడి దహనం రోజు పటేల్, ఇతర గూడెం పెద్దలు ఉపవాస దీక్షలతో సమీప అడవికి వెళ్లి వెదురు బొంగులు తెస్తారు. రెండు వెదురు బొంగులను పక్కన పెట్టి మిగితా వాటితో చిక్కం (పుల్లారాలు) కడతారు. ఈ పుల్లారాలకు గ్రామ పటేల్ ఇంటిలో కుడకలు, గారెలు, వంకాలు, ఉల్లిగడ్డలు, మోదుగు పూలతో పుల్లారాలను తయారు చేసుకొని సాయంత్రం ఇళ్లలో నుండి మగవారు గ్రామ పటేల్ ఇంటికి చేరుకుంటారు. కుడుకలు, మొదుగ పువ్వులు, పుల్లారాలను, చక్కెర పోంగలిను, చొప్పగడ్డి, తరదిర పూజ సామగ్రితో గ్రామ పటేల్ ఇంటి నుంచి డోలు సప్పుళ్ళ, ఇతర వాయిద్యాలతో గూడెం పొలిమేరలకు చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అగ్ని మంట ఏర్పాటు చేసి రెండు వైపులా వెదురు బోంగులు పెట్టి పుల్లారా దండలను వాటికి కట్టి అగ్నికి చూపిస్తూ చిన్నారులు ఆడిన కోళలను దహనం చేసి పూజలు నిర్వహిస్తారు. మంటలకు వెదురు బొంగులు వంగి బొంగులకు కట్టిన పుల్లారాలు కింది పడేటప్పుడు గొంగలితో ఓడిసి పట్టుకుంటారు. ఈ సమయంలో నృత్యం చేస్తూ మంటలపై దాటుతూ సంబరాలు నిర్వహిస్తుంటారు. ఇంటిలో ఉండే చిన్న పిల్లలకు చక్కర పేర్లు వేసుకోని సందడి చేస్తారు. కొన్ని చోట్ల ఇప్ప చెట్టు ఆకులు రాలగొడుతారని ఆదివాసీ పెద్దలు చెబుతున్నారు. ఇలా చేస్తే వచ్చే వేసవిలో ఇప్ప పువ్వు బాగా కాస్తుందని వారి నమ్మకం. అనంతరం పుల్లారా నుండి సేకరించిన వస్తువలను నైవేద్యంగా వండి గుడెంలో ఇంటింటా పంచుతారు. రాత్రి పటేల్ ఇంటి నుండి ప్రత్యేక నైవేద్యం తో కామదహనం చోటుకు వెళ్లి ఆటాపాటలు, పూజలతో రాత్రంతా జాగరణ చేస్తారు. మరుసటి ఉదయం కాముడి దహనం బూడిద చేన్లలలో చల్లి పనులు ప్రారంభించి హోలీ ఉండగను ఘనంగా నిర్వహించుకుంటారు. ఆదివాసీలు నిర్వహించుకునే దురాడీ ఉత్సవాల్లో మహిళలకు ప్రవేశం ఉండదు. కానీ ఉత్సవం జరుగుతున్నప్పుడు కొద్ది దూరం నుండి అంబలిని నైవేద్యంగా సమర్పించి ఇళ్లకు వెళ్తారు. ఎట్టి పరిస్థితుల్లో దురాడీ ఉత్సవాలు జరుగుతున్న చోటికి రారు.

**కుడకల కొనుగోలు..**


హోలీ పండగ వచ్చిందంటే ఆదివాసీ ప్రజలు సమీపంలో వారసంత, కిరణాల దుకాణాల్లో కుడకలను కొనుగోలు చేస్తారు. కుడకలు కొనుగోలుతో కిరణాల దుకాణాల్లో సందడి నెలకొంది. చిన్నారులకు మెడల వేసే చక్కెరి పెర్ల దండల కొనుగోలుతో సందడిగా నెలకొంది.





# డబ్బింగ్ మోడ్ లో 'పెద్ది'!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ )ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది' సినిమా వేసవిలో గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో బజ్ నెక్ట్స్ లెవల్‌కి చేరుకుంది. బుచ్చి బాబు సనా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఆస్కార్ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ )స్వరపరిచిన ఫస్ట్ షాట్ గ్లింప్స్, బ్లాక్ బస్టర్ ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి రికార్డులను బద్దలు కొట్టింది. ఇక ఇప్పుడు రామ్ చరణ్ 'పెద్ది' డబ్బింగ్ ప్రారంభించారు. పెద్ది పాత్రలో చరణ్ చెప్పిన 'ఏమది' డైలాగ్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్-విజేత స్వరకర్త AR రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.






## బాలయ్య సరికొత్త మేకోవర్..

నందమూరి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'NBK 111' చిత్రానికి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఒకటి బయటికొచ్చింది. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'గాడ్ ఆఫ్ మాసెస్' బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం.. మార్చి 6 నుంచి రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించుకోనుంది. భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో షూటింగ్ మొదలు పెట్టనున్నట్టుగా సమాచారం. ఈ చిత్రంలో బాలకృష్ణ మునుపెన్నడూ చూడని విధంగా ఒక అండర్‌వరల్డ్ డాన్ పాత్రలో కనిపించబోతున్నారట.ముంబై మాఫియా నేపథ్యంతో సాగే ఈ యాక్షన్ అడ్వెంచర్ కోసం దర్శకుడు గోపీచంద్ మలినేని ఒక పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. అయితే రెండు రోజుల క్రితం బాలయ్యపై ప్రత్యేకంగా లుక్ టెస్ట్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ లుక్ టెస్ట్‌లో బాలయ్య డిఫరెంట్ గెటప్పులు ట్రై చేశారని, సినిమా కోసం ఆయన సరికొత్త మేకోవర్ కాబోతున్నారని వినికిడి. పాత్ర డిమాండ్ మేరకు కాస్త స్లిమ్‌గా మారాలని దర్శకుడు సూచించడంతో.. బాలయ్య ప్రస్తుతం తన శరీరాకృతిని మార్చుకునే పనిలో బిజీగా ఉన్నారట. డాన్ పాత్ర కోసం ప్రత్యేకంగా కసరత్తులు చేస్తున్నారట. NBK 111 చిత్రంలో అగ్ర కథానాయిక నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది. నిజానికి ఈ సినిమాకు ముందుగా అనుకున్న కథ వేరు. కానీ బడ్జెట్ కారణంగా ఆ కథను పక్కకు పెట్టారు. ఆ సినిమాలో హీరోయిన్‌గా నయన తారను తీసుకున్నారు. కానీ ఇప్పుడు మారిన కథలో ఆమె ఉండే ఛాన్స్ లేదని అన్నారు. చివరకు అందులో నిజం లేదని తెలిసింది. బాలయ్య-నయనతార కాంబినేషన్‌లో వస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ కావడంతో.. ఎన్బీకే 111 పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.



## నెగటివ్ రోల్‌లో సాన్యా?

బాలీవుడ్ నటి సాన్యా మల్హోత్రా రీసెంట్‌గా జరిగిన ఒక సమ్మిట్‌లో సోషల్ మీడియా తీరుపై తన మనసులోని మాటను బయటపెట్టింది. ఇప్పుడు సోషల్ మీడియాలో ఏ విషయం కూడా సీరియస్‌గా ఉండటం లేదని, అంతా గందరగోళంగా మారిపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఎవరైనా ఏదైనా మంచి పాయింట్ చెప్పినా, దాన్ని వినే ఓపిక ప్రజలకు లేదని.. ఏదైనా సరే కొన్ని రోజులు, లేదా కొన్ని గంటల్లోనే అందరూ మర్చిపోతున్నారని సాన్యా పేర్కొంది. ముఖ్యమైన సామాజిక సమస్యలు కూడా సోషల్ మీడియా అల్గారిథమ్‌లో పడి ఎక్కడో కలిసిపోతున్నాయని, ప్రజల్లో ఒకరిపై ఒకరికి ఉండాల్సిన జాలి, దయ తగ్గిపోవడం నిజంగా భయపెట్టే విషయమని ఆమె వివరించింది. నటిగా తన కెరీర్ గురించి వివరిస్తూ.. భవిష్యత్తులో తనకు అస్సలు నచ్చని ఒక నెగటివ్ క్యారెక్టర్‌లో నటించాలని ఉందని సాన్యా వెల్లడించింది.ఒక నటిగా ప్రతి పాత్రతోనూ మమేకం కావాల్సి ఉంటుందని, అందుకే తనకు నచ్చని వ్యక్తిగా నటించడం ఒక పెద్ద సవాలు అని ఆమె అభిప్రాయపడింది. తనను కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకువచ్చే అద్భుతమైన దర్శకులతో పనిచేయడం తన అదృష్టమని, రాబోయే రోజుల్లో రాజ్‌కుమార్ రావు తో కలిసి 'టోస్టర్' అనే క్రేజీ ప్రాజెక్టులో కనిపించబోతున్నట్లు ఆమె తెలిపింది. ప్రస్తుతం సాన్యా మల్హోత్రా అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో బాబీ డియోల్‌తో కలిసి 'బందర్' అనే చిత్రంలో నటిస్తున్నారు. మే 22న థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమా వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతోంది. అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక స్టార్ నటుడి కథాంశంతో, మన న్యాయవ్యవస్థలోని లోపాలను, అణిచివేసిన గొంతులను ఈ సినిమా ప్రతిబింబించబోతోంది. సామాజిక స్పృహతో సాన్యా చేస్తున్న ఈ ప్రయోగాత్మక చిత్రంపై ప్రస్తుతం సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 44 ఏళ్ల తర్వాత ఇంటికి 'మల్లోజుల'



- భావోద్వేగానికి గురైన కుటుంబసభ్యులు
- పెద్దన్న అంజన్న ఆరోగ్యం గురించి ఆరా..
- ఎన్నికల్లో పోటీ చేయాలని కోరిన స్నేహితులు
- 31 తర్వాత మళ్లీ వస్తా.. అప్పుడే అన్నీ మాట్లాడతా
- పోలీసుల తొందరతో తినకుండానే గడ్చిరోలికి
- అడుగడుగునా మహారాష్ట్ర పోలీసుల భద్రత

**మంచిర్యాల, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

నలభైనాలుగేళ్ల అజ్ఞాత జీవితం.. అనంతరం ఆయుధాలతో సహ పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు.. పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోనూ దాదా తన స్వస్థలం అయిన పెద్దపల్లిలో అడుగుపెట్టారు. ఆయనను చూసి ఒక్కసారిగా కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. తనపెద్దన్న అంజన్నను ఆలింగనం చేసుకుని కన్నీళ్ల పర్యంతమయ్యారు. మహారాష్ట్ర పోలీసుల భద్రతలో వచ్చిన ఆయనను పోలీసులు తొందర పెట్టడంతో భోజనం చేయకుండానే వెళ్లారు.

**అక్టోబర్ 14న అరవై మందితో కలిసి లొంగుబాటు..**

ఆపరేషన్ కగార్‌తో ప్రజా పోరాటాల ద్వారా లక్ష్యాలను సాధించాలని భావించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోనూ దాదా తన సహచరులు 60మంది మావోయిస్టులతో కలిసి గత ఏడాది అక్టోబర్ 14వ తేదీన గడ్చిరోలిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఎదుట ఆయుధాలతో సహ లొంగిపోయారు. అంతకుముందు గత ఏడాది జనవరిలో తన ఉద్యమ సహచరి సిడాం విమల చంద్ర అలియాస్ తారక మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఎదుట లొంగిపోయారు. మల్లోజుల లొంగిపోయిన తర్వాత ఆయన పెద్దపల్లికి ఎప్పుడెప్పుడు వస్తాడా అని కుటుంబ సభ్యులు, చిన్ననాటి స్నేహితులు, బంధువులు, అభిమానులు ఎదురుచూస్తున్నారు. తన పెద్దన్న మల్లోజుల ఆంజనేయులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఆయన మహారాష్ట్ర డీజీపీ అనుమతి తీసుకుని తన భార్య సిడాం విమల చంద్ర అలియాస్ తారకతో కలిసి ఆదివారం ఉదయం పెద్దపల్లిలోని వారి నివాసానికి మహారాష్ట్ర పోలీసుల భద్రత మధ్య వచ్చారు. దీంతో ఆయనను ఒక్కసారిగా వారి కుటుంబ సభ్యులు చూసి భావోద్వేగానికి గురై ఆనంద భాష్పాలు కార్చారు. ఒక సోదరుడు, వదిన తప్ప వారి కుమారులు, కూతురు, ఇతర బంధువులను ఆయన గుర్తు పట్టలేకపోయారు. వేణుగోపాల్ అన్న అరోగ్యం గురించి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే హైదరాబాద్‌కు వెళ్లి చూపించుకోవాలని సూచించారు. తన కొడుకులు ఎప్పుడు వస్తారా అని ఎదురు చూసిన తన తల్లి మల్లోజుల మధురమ్మ(99) మూడున్నరేళ్ల క్రితం మృతి చెందగా, అప్పుడు అజ్ఞాతంలో ఉన్న సోనూ 'మన్నించు అమ్మ' అంటూ లేఖ రాసిన విషయం తెలిసిందే. అమ్మ మరణం గురించి అన్నదమ్ములిద్దరు చర్చించుకున్నారు. ఆయన పెద్దపల్లికి వస్తున్నారనే సమాచారంతో హైదరాబాద్‌లో ఉంటున్న తన సోదరుని కుమార్తె దీప తన పిల్లలతో కలిసి పెద్దపల్లికి ముందే చేరుకున్నారు. తన సోదరుని కుమారుడు, కుమార్తె, మనవలతో, వదినతో ముచ్చటించారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మల్లోజుల వచ్చారని తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు, ఇతర బంధువులు, ఇరుగు పొరుగు అంత ఆయన నివాసానికి చేరుకోగా, వారితో మల్లోజుల ముచ్చటించారు.

**నలభై నాలుగు ఏళ్ల క్రితం అడవుల్లోకి..**

నలభై నాలుగేళ్ల సంవత్సరాల క్రితం తన చిన్నన్న అయిన మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీ తాడిత, పీడిత ప్రజల కోసం విప్లవోద్యమ బాట పట్టగా, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని వేణుగోపాల్‌రావు సైతం అడవులబాట పట్టారు. కొద్దిరోజుల పాటు తెలంగాణ ప్రాంతంలో విప్లవోద్యమాన్ని సాగించిన ఆయన అంచలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగి దండకారణ్యానికి పరిమితం అయ్యారు. 2011నవంబర్ 24నతన సోదరుడు మల్లోజుల కోటేశ్వర రావు పశ్చిమ బెంగాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీలో వేణుగోపాల రావు కీలకంగా మారారు. అభయ్ పేరిట అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీ లేకుండా చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన విషయం తెలిసిందే. ఏడాదిన్నర క్రితం కగార్ ఆపరేషన్ చేపట్టి వేలాదిమంది భద్రత బలగాలతో కర్రెగుట్టలు, అబూజ్‌మాడ్ దండకారణ్యం మొత్తం జల్లెడపట్టి అనేక మందిని ఏరేశారు. దీంతో చాలా మంది మావోయిస్టులు లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల్ రావు సైతం నాలుగున్నర నెలల క్రితం లొంగిపోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన గడ్చిరోలిలోనే ఉంటున్నా పెద్దపల్లిలో అడుగు పెట్టలేదు.

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలి..**

మల్లోజుల రాకతో అనేకమంది వారి నివాసానికి చేరుకున్నారు. తనను కలిసిన మిత్రులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి శాసనసభ్యుడిగా పోటీచేయాలని కోరగా.. ఆయన చిరునవ్వు చిందించాడు. పోలీసులు కొందరిని మాత్రమే మల్లోజులను కలిసేందుకు అనుమతించారు. మీడియాను సైతం అనుమతించ లేదు. ఫొటోలు, వీడియోలు తీయకుండా నిలువరించారు. అయితే మల్లోజుల వేణుగోపాల్‌రావు మాత్రం 'తాను ఇప్పుడే మీతో ఏమీ మాట్లాడలేను.. అంజన్న ఆరోగ్యం బాగా లేకపోవడం వల్ల తనని పరామర్శించేందుకు ఇక్కడికి వచ్చాను. మార్చి 31 తర్వాత మళ్లీ పెద్దపల్లికి వస్తాను. అప్పుడు మీతో అన్ని విషయాలు మాట్లాడతాను.' అని స్పష్టం చేశారు. తిరిగి మధ్యాహ్నం తన సహచరితో కలిసి గడ్చిరోలికి వెళ్లి పోయారు.

**మహారాష్ట్ర పోలీసుల భద్రత మధ్యనే..**

మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగిపోయిన నాటి నుంచి మహారాష్ట్ర పోలీసుల భద్రత మధ్యనే ఉంటున్నారు. ఆయన ఆయుధాలతో సహ 60మంది మావోయిస్టులతో కలిసి లొంగిపోయిన తర్వాత మావోయిస్టు పార్టీ ఆయన లొంగుబాటును తీవ్రంగా ఖండించడంతోపాటు చర్యలు తీసుకుంటా మంటూ హెచ్చరికలు జారీచేసిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆయనకు మహారాష్ట్ర పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. గడ్చిరోలి నుంచి ఎటు వెళ్లకుండా చూస్తున్నారు. తన సోదరుడి ఆరోగ్యం బాగా లేకపోవడంతో మహారాష్ట్ర డీజీపీ అనుమతితో భద్రతా సిబ్బందితో కలిసి ఆదివారం పెద్దపల్లికి వచ్చారు. ఆయన తన కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి కేవలం నాలుగు గంటలు మాత్రమే పెద్దపల్లిలో ఉన్నారు. అప్పటికే మల్లోజుల పెద్దపల్లికి వచ్చారనే సమాచారం అందుకున్న అనేక మంది అక్కడికి చేరుకున్నారు. దీంతో మహారాష్ట్ర పోలీసులు ఆయనను తొందర పెట్టడంతో అన్నం తినకుండానే తిరిగి గడ్చిరోలికి వెళ్లారు. ఆపరేషన్ కగార్ డెడ్‌లైన్ ఈ నెలాఖరుతో ముగియనున్నది. తర్వాత ఆయన మళ్లీ రానున్నారు.

---

# మావోయిస్టులపై 'విష' తూటాల ప్రయోగం?



- తీవ్రమైన మంట.. వాంతులు.. భరించలేని దాహం!
- ఎన్‌కౌంటర్‌లో భయంకర అనుభవాలు
- సంచలనం సృష్టిస్తున్న మావోస్టు అగ్రనేత ఫినిక్స్ కథనం

**న్యూస్ డెస్క్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**

మావోయిస్టు ఆపరేషన్లలో పాల్గొంటున్న భద్రతా బలగాలు విషపూరిత తూటాలు వాడుతున్నాయా?.. అంతర్జాతీయంగా నిషేధించిన రసాయన ఆయుధాలతో తలపడుతున్నాయా?.. జీవ రసాయన పదార్థాల వాడకం అంతర్గతంగా జరుగుతోందా? అంటే అవుననే అంటున్నాయి మావోయిస్టు వర్గాలు. ఛత్తీస్‌గఢ్ గరియాబంద్ జిల్లా కుల్హాదీఘాట్ అడవుల్లో గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్ నుంచి బయటపడిన ఓ మావో యిస్టు అగ్రనేత 'ఫినిక్స్' పేరిట రాసిన రిపోర్టు ఇప్పుడు సంచ లనం సృష్టిస్తోంది. భద్రతా బలగాలు ప్రయోగించిన షెల్ ముక్కలు తగిలిన వారు కేవలం గాయాలతోనే కాకుండా.. నొప్పి, మంట, భరించలేని బాధతో విలవిలలాడుతూ తీవ్రమైన దాహంతో వాంతులు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆ కథనంలో పేర్కొనారు.

**నరకం చూపించిన విష షెల్లింగ్ !**

గరియాబంద్ అడవుల్లో గతేడాది మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య భీకరమైన ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల కదలికలపై పక్కా సమాచారంతో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ)తో పాటు ఒడిసా స్పెషల్ ఆపరేషన్ గ్రూపు(ఎస్‌ఓజీ), సీఆర్‌పీఎఫ్‌కు చెందిన కోబ్రా బెటాలియన్లకు చెందిన 400మంది భద్రతా బలగాలు ఈ సంయుక్త ఆపరేషన్‌ను పర్యవేక్షించాయి. దాదాపు 48 గంటల పాటు జరిగిన ఎదురు కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి అలియాస్ చలపతి సహా 16మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్ నుంచి బయటపడి ప్రాణాలు కాపాడుకున్న ఒక మావోయిస్టు నేత ఘటనా స్థలంలో తాను ఎదుర్కొన్న పరిస్థితులను వివరిస్తూ పార్టీకి రిపోర్టు పంపారు. షెల్స్ తగిలిన సహచర మావోయిస్టులు తీవ్రమైన నొప్పి, భరించలేని మంటతో అరిచారని అందులో తెలిపారు. దానికి తోడు విపరీతమైన దాహం, వాంతులతో నరకయాతన అనుభవించారని వెల్లడించారు. గతంలో లొంగిపోయిన మావోయిస్టు నేత జంపన్న ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ద్వారా వెలుగులోకి తీసుకుని రావడంతో దీనిపై చర్చ మొదలైంది. ప్రపంచవ్యాప్తంగా రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధిస్తూ కెమికల్ వెపన్ కన్వెన్షన్ ఒప్పందంపై భారత్ సంతకం చేసింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

---

# బంగారం, ఆయుధాల డంప్‌లు ఎక్కడ?

**క్యాడర్ పరిస్థితి, పార్టీలోని చివరి దశ పరిణామాలపైనా ప్రశ్నలు!**

**మావోయిస్టు పార్టీ గుట్టుమట్లపై గుచ్చిగుచ్చి ప్రశ్నిస్తున్న నిఘా బృందాలు**

**మరికొద్ది రోజులు పోలీసుల అదుపులోనే మావోయిస్టు అగ్రనేతలు**

ఇటీవల తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు మరికొన్నాళ్లు పోలీసుల అదుపులోనే ఉండే పరిస్థితులు కన్పిస్తున్నాయి. మావోయిస్టు పార్టీలో కీలకమైన పొలిట్‌బ్యూరో సభ్యులు, మిలటరీ కమిషన్ ఇన్‌చార్జి, కేంద్ర కమిటీ సభ్యులైన మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని విచారించడానికి పలు కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థల అధికారులు హైదరాబాద్ చేరుకున్నారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ), రిసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా), ఆర్మీ ఇంటెలిజెన్స్‌తో పాటు కేంద్ర సాయుధ బలగాలైన సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్ తదితర విభాగాలకు చెందిన నిఘా బృందా లు దేవ్‌జీ, రాజిరెడ్డిని పలు విషయాలపై ప్రశ్నిస్తున్నాయి. లొంగిపోయిన నూనె నర్సింహరెడ్డి అలియాస్ గంగన్న, బడే చొక్కారావును సైతం దర్యాప్తు బృందాలు వేర్వేరుగా ప్రశ్నిస్తున్నాయి. మావోయిస్టు పార్టీకి సంబంధించిన పొలిట్ బ్యూరో నిర్ణయాలు, చర్యలు, పార్టీ నిర్వహణ, ఆర్థిక వనరులు, ఆయుధాలు, అంతర్జాతీయ సంబంధాలు, లింకులు, ఆయుధాల సరఫరా వ్యవస్థలు, ఆయుధాల ఏజెంట్లు, మిగిలిన క్యాడర్ వివరాలు గురించి కేంద్ర బృందాలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ గత ఏడాది ఎన్‌కౌంటర్‌లో మరణించిన తర్వాత అనధికారికంగా పార్టీ పగ్గాలు చేపట్టిన దేవ్‌జీ పార్టీ నిర్వహణ బాధ్యతలు నిర్వహించిన క్రమంలో పార్టీ ఆదాయం, ఆర్థిక వనరులు గురించి ఆయనకు కీలక సమాచారం తెలిసే ఉంటుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

మావోయిస్టు పార్టీ వద్ద పెద్ద ఎత్తున ఆయుధాలతోపాటు వందల కోట్ల రూపాయల విలువైన బంగారం ఉందని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇటీవల మహారాష్ట్రలో పట్టుబడిన ఒక మా వోయిస్టు అగ్రనేత లొంగుబాటు తర్వాత మీడియా తో మాట్లాడుతూ.. తాను పార్టీ నుంచి బయటకు వచ్చే సమయంలో రూ.ఆరు కోట్ల విలువైన బంగా రం, భారీగా నగదు పార్టీకి అప్పగించి వచ్చామని పేర్కొన్నారు. తెలంగాణలో ఇటీవలి కాలంలో మావోయిస్టు నేత, పీఎల్‌జీఏ కమాండర్ బార్సేదేవా పట్టుబడిన సమయంలో తెలంగాణ చరిత్రలోనే మొదటి సారిగా మావోయిస్టు డంప్ నుంచి రూ.20 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 48 అత్యంత అధునాతన ఆయుధాలు పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. మావోయిస్టు పార్టీ గతంలో కాంట్రాక్టర్ల నుంచి కొంత డబ్బు వసూలు చేసిందనేదీ బహిరంగ రహస్యమే. పార్టీ నిర్వహణకు సేకరించిన డబ్బు నిర్వహణ కష్టంగా మారడంతో కరోనాకు ముందు పెద్దఎత్తున బంగారు బిస్కెట్లను పార్టీ కొని డంప్‌ల్లో దాచిందని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దాదాపు రూ.500 కోట్ల బంగారం మావోయిస్టు పార్టీ వద్ద ఉందనే అనుమానాలను నిఘావర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ స్థాయిలో కాకున్నా కనీసం రూ.100 కోట్ల విలువైన బంగారం నిల్వల సంగతైనా అగ్రనాయకులకు తెలిసి ఉంటుందనే అనుమానాల నేపథ్యంలో అధికారులు దేవ్‌జీ నుంచి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆయుధాల డంప్ లు, ఆయుధాల నిల్వల వివరాలను తెలుసుకోవడానికి దర్యాప్తు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# బతికున్నంతకాలం విప్లవోద్యమానికి రుణపడి ఉంటా



**విప్లవోద్యమం అంతం కాలేదు**
**మావోయిస్టు మాజీ నేత బండి ప్రకాశ్**

**మందమర్రి, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
విప్లవోద్యమంలో పని చేసినందునే తనకు ఈ రోజు గుర్తింపు వచ్చిందని లేకపోతే సమాజం లో తాను సాధారణ మనిషేని మాత్రమేనని, బతికున్నంతకాలం విప్లవోద్యమాని కి రుణపడి ఉంటా నని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) మాజీ కార్యదర్శి బండి ప్రకాశ్ తెలిపారు. సమాజంలో దోపిడీ, పీడన, అస మానతలు ఉన్నంతకాలం మావోయిజం, లెనిని జం ఉంటుందన్నారు. మందమర్రిలోని బండి ప్రకాశ్మి త్రుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వ హించిన బండి ప్రకాశ్ దంపతులు, మాజీ మావోయిస్టు అప్పాచి నారాయణ దంప తులకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనం లో బండి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రజలే చరిత్ర నిర్మాతలని సమాజాన్ని మార్చే శక్తి వారికి ఉంటుందన్నారు. విప్లవో ద్యమం అంతం కాలేదని.. సమాజంలో దోపిడీ, పీడన, అసమానతలు ఉన్నంతకాలం మావోయిజం, లెనినిజం ఉం టుందని మావోయిస్టు పార్టీ తెలంగాణ కమిటీ మాజీ సభ్యు డు, సింగరేణి కార్మిక సమాఖ్య మాజీ కార్యదర్శి బండి ప్రకా శ్ తెలిపారు. అనారోగ్యంతో పార్టీకి భారం కాకూడదనే ప్రజా జీవితంలోకి వచ్చానని తెలిపారు. అనంతరం అ ప్పాచి నారాయణ మాట్లాడుతూ ప్రజాప్రభు త్వం ఇచ్చిన అవకాశంతోనే తాము ప్రజాజీ వితంలోకి వచ్చామన్నారు. అనంతరం ఐఎన్టీ యూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ప్రసాద్, మాజీ మంత్రి బోడ జనార్ధన్, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు మాట్లాడారు. వీరి ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు డప్పుకొడుతూ నృత్యం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళ నానికి హెచ్ రవీందర్ అధ్యక్షత వహించగా ఆయన మిత్రు లు మేదరి సత్యనారాయణ, ఓ. రాజశేఖర్, వాసాల శంకర్, నక్క వెంకట్రావు, ఏబూసి యాగయ్య, కార్మికనేత కెంగర్ల మల్లయ్యతో పాటు కాంపెల్లి సమ్మయ్య, గురిజాల రవీందర్రావు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు సన్నద్ధం కావాలి



**చెన్నూర్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
గోదావరి పుష్కరాలకు అన్ని ప్రభుత్వ శాఖలు సన్నద్ధం కావాలని జైపూర్ ఏసీపీ వెంక టేశ్వర్లు అన్నారు. ఆదివారం పోలీసు, మున్సిపల్, దేవాదాయ, పంచాయతీరాజ్, ఫారెస్ట్, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి చెన్నూర్ గోదావరినది పరిసరాలను సం దర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ 2015లో జరిగిన పుష్కరాల్లో రోజుకు 20 నుంచి 30 వేల మంది పుణ్యస్నానం ఆచరించారన్నారు. జాతీయ రహ దారి కనెక్టివిటీ ఉండడంతో 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరిగే పుష్క రాలకు రోజుకు సుమారు 50 వేల నుం చి లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసేం దుకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తే కలెక్టర్ ద్వారా ప్రభుత్వా నికి నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పద్మ, సీఐలు బన్సీలాల్, కృష్ణ, కమిషనర్ మురళీకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉదయ్ పాల్గొన్నారు.



### క్యాతనపల్లి దాడి ఘటనలో
# మరో ముగ్గురి అరెస్ట్

**మందమర్రి, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్పై దాడి జరిగింది. ఈ దాడి ఘటనలో మరో ముగ్గురిని రామకృష్ణాపూర్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఏ6 మేడిపల్లి సంపత్, ఏ9 బడ్డారు సూరిబాబు, ఏ14 ముస్తఫాలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించడంతో ఆదిలాబాద్ జైలుకు తరలించారు. కాగా ఇదే కేసులో కొత్తగా మరో 10 మందిని నిందితులుగా చేర్చారు. అయితే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్తో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేయగా ఆదిలాబాద్ జైలులో రిమాండ్లో ఉన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు**

**మంచిర్యాల, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ ప్రజా సంక్షేమం కోసం పనిచేయా లని, ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు వెం టనే పరిష్కరించేలా చూడాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అన్నారు. నగ రంలోని 59వ డివిజన్ కార్పొరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ తన 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం సందర్భంగా ఆదివారం డివిజన్లో ఏర్పాటు చేసిన ప్రజా కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగీలాల్ సోమాని, డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# బాసర ఆర్జీయూకేజీతో ఒప్పందం



**నిర్మల్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేజీ (బాసర ట్రిపుల్ ఐటీ)లోని మెటల్ ఆర్జి ఇంజనీరింగ్ విభాగం హైదరాబాద్ కు చెందిన మ్యాట్ విజ్ ఇమ్యూనిటీ ప్రవేట్ సంస్థతో ఆదివారం ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. బాసర ట్రిపుల్ వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ సమక్షంలో అధికార ఒప్పందం చేసుకున్నారు. ఈ రెండు విభాగాల్లో ఉమ్మడి పరిశోధనలు సాంకేతిక నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి ఈ ఒప్పందం బోధపడు తుందని బాసర ట్రిపుల్ ఐటీ అధికారులు పేర్కొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన అదనపు కలెక్టర్‌కు ఆత్మీయ సన్మానం



**ఆదిలాబాద్, మార్చి 1 (ప్రభాత సమాచారం)**
ఉద్యోగ విరమణ పొందిన అదనపు కలెక్టర్ శ్యామలాదేవి దంపతులను జిల్లా అధికార యంత్రాంగం ఆదివారం ఘనంగా సత్కరిం చింది. పట్టణంలోని రెవెన్యూ గార్డెన్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్ర మంలో కలెక్టర్ రాజర్షి షా, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని పూలమాలలు, శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఆమె సేవలను కొనియాడు తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.